



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం డిసెంబర్ 19 2025 | సంపుటి : 2 | సంచిక : 75 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## పంచాయితీ ఫలితాలు
# మా పాలనకు గీటురాయి

### రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత

కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి

- బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు
- ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్18:**
మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శు భాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు.

2లో..

## ప్రధాని మోడీకి
# మరో గౌరవం

### - ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం



**న్యూఢిల్లీ,డిసెంబర్18**
భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం.భారత్ - ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్-కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

## తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల




తెలంగాణలో 1,370 గ్రూప్ -3 పోస్టులకు అభ్యర్థుల ఎంపిక జాబితా విడుదలైంది.



## ఫోన్ ట్యాపింగ్ కేసు: సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో మరో సిట్

**హైదరాబాద్:**
ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ఆధ్వర్యంలో సీనియర్ ఐపీఎస్ అధికారులతో మరో సిట్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

2లో



## సంఖ్యాబలం ఉండడంతోనే అవిశ్వాసం

### మేయర్ స్రవంతిపై అవిశ్వాసంపై కోటంరెడ్డి

**నెల్లూరు,డిసెంబర్18 :**
సంఖ్యా బలం ఉండటంతో మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ మేయర్‌గా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.



## జిల్లా పరిషత్
# ఎన్నికలకు సిద్ధం కండి

- భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి
- సర్పంచ్ ఎన్నిక లఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం
- ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం
- యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

**యాదాద్రి భువనగిరి,డిసెంబర్18 :**
జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

మిగతాది 2లో




మిగతాది 2లో

## సిఎం రరేవంత్ రెడ్డి నిర్వాకం

» రెండుసార్లు రైతుభరోసాకు ఎగనామం
» మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు

**మెదక్,డిసెంబర్18 :**
రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. వ్యవసాయానికి కరెంట్, నీళ్లు అవసరం అయితే కాంగ్రెస్ మాత్రం యాప్ లు, మ్యాప్ లు కావాలి అంటుందన్నారు. తాజాగా మెదక్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి వచ్చాక బస్ ఛార్జీలు రెండేళ్లలో రెండింతలు పెరిగాయి.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని ఆరోపించారు. రైతులకు యూరియా సరిపడ రెండు ప్రభుత్వాలు ఇవ్వట్లేదు.. కాంగ్రెస్ చేసే తుగ్లక్ పనులతో కౌలు రైతులు, రైతుల మధ్య పంచాయితీ జరుగుతుందని విమర్శించారు. ఎరువుల కోసం యాప్ తెచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.



## చంద్రబాబుకు మరో
# అరుదైన గౌరవం

» బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు
» పురస్కారాన్ని ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్
» అభినందించిన డిప్యూటి సిఎం పవన్ తదితరులు

2లో..

**అమరావతి,డిసెంబర్18 :**
ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది.




2లో

## నాంపల్లి కోర్టుకు
# బాంబు బెదిరింపు

మిగతాది 2లో



## కోర్టు సమయం వృథా చేస్తారా?.. హీరాగ్రూప్‌నకు భారీ జరిమానా విధించిన హైకోర్టు



## రూ.15వేల కోట్ల విలువైన భూమి తెలంగాణ ప్రభుత్వానిదే: సుప్రీంకోర్టు కీలక తీర్పు

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కండి

మొదటిపేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే ప్లళెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు

కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.

## కోర్టు సమయం వృథా చేస్తారా?.. హీరాగ్రూప్‌నకు భారీ జరిమానా విధించిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

నౌహీరా షేక్‌కు చెందిన హీరా గ్రూప్‌నకు హైకోర్టు భారీ జరిమానా విధించింది. రూ.5 కోట్ల జరిమానా విధించిన న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక... ఆ మొత్తాన్ని 8 వారాల్లో పీఎం సహాయ నిధికి జమ చేయాలని హీరా గ్రూప్‌ను ఆదేశించారు. కోర్టును తప్పుదోవ పట్టించేలా పిటిషన్ దాఖలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి.. భారీ జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పేదల నుంచి పెట్టుబడి పేరుతో డబ్బులు వసూలు చేసి తిరిగి చెల్లించలేదని హీరా గ్రూప్‌తో పాటు.. నౌహీరా షేక్ పైనా ఈడీ అధికారులు పీఎంఎల్‌ఏ కింద కేసు నమోదు చేశారు.

దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు హీరా గ్రూప్‌నకు చెందిన 59 ఆస్తులను అటాచ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ ఆస్తులను వేలం వేసేందుకు ఈడీ అధికారులు %మీుజ% లిమిటెడ్ వెబ్ సైట్‌లో వివరాలు ఉంచారు. ఈనెల 26న వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈడీ అధికారులు సరిగా వేలం నిర్వహించడం లేదని, ఆస్తుల విలువ తక్కువగా చూపించారని నౌహీరా షేక్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వేలాన్ని రద్దు చేయాలని కోరారు. అప్పటి వరకు వేలం వేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వేలం వేస్తున్నట్లు ఈడీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న జస్టిస్ నగేశ్ భీమపాక.. పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పిటిషన్లు వేసి కోర్టు సమయ వ ృథా చేస్తున్నారన్న న్యాయమూర్తి.. ఈ మేరకు హీరాగ్రూప్‌నకు రూ.5కోట్ల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఎంపికైన అభ్యర్థులతో ప్రొవిజినల్ నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ గురువారం తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. గతేడాది నవంబర్‌లో గ్రూప్-3 ఉద్యోగ నియామక పరీక్ష నిర్వహించగా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.67లక్షల మంది అభ్యర్థులు రాసిన విషయం తెలిసిందే.

**గ్రూప్ 3 పోస్టులకు ఎంపికైన వారి జాబితా**

గతంలో జనరల్ ర్యాంకింగ్స్, మెరిట్ జాబితాలను విడుదల చేసిన అధికారులు.. వెబ్ ఆప్షన్లు నమోదు అనంతరం అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి తాజాగా ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లు, ఎంపికైన పోస్టు కోడ్, ప్రాంతం వివరాలను ఈ జాబితాలో పేర్కొన్నారు. మొత్తంగా 1,388 గ్రూప్-3 పోస్టులు ఖాళీగా ఉండగా.. ప్రస్తుతం 1370 పోస్టులకు మాత్రమే అభ్యర్థుల ఎంపిక జాబితాను విడుదల చేశారు. తదుపరి వెరిఫికేషన్ కోసం ఒక పోస్టును హోల్డ్ చేసిన అధికారులు.. మరో 17 పోస్టుల ఖాళీలకు సంబంధించిన ఫలితాలు తర్వాత వెల్లడిస్తామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## రూ.15వేల కోట్ల విలువైన భూమి తెలంగాణ ప్రభుత్వానిదే:

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. రూ.15వేల కోట్ల విలువ చేసే భూములకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూ వివాదం కొనసాగుతోంది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది.

## ఇద్దరు అవినీతి ఉద్యోగుల పట్టివేత

అవినీతికి పాల్పడ్డ ఇద్దరు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. నిర్మల్, ఖమ్మం జిల్లాలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా భైంసా మండలంలో తానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి భీమన్న గురువారం మధ్యాహ్నం బాధితుడి నుంచి రూ. 9వేలు ఫోన్ పే చేయించుకున్నందుకు ఆధారాలతో సహా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. భైంసా ఎన్‌బీ నగర్‌లో నివాసముండే ఒకరు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్, ఎఫ్‌టీఏ బిల్లు కోసం సీనియర్ అసిసెంట్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం దాడులు చేసి భీమన్నను పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్న ఉషా శుభ కామేశ్వరి రూ. 10 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. ల్యాండ్ మ్యుటేషన్ కోసం అవసరమైన ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్‌కు ఆర్ఐను సంప్రదించారు.

## సిఎం రరేవంత్ రెడ్డి నిర్వాకం

మొదటిపేజీ తరువాయి

. సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతులకు క్లారిటీ ఇవ్వాలన్నారు. ఒక వేళ నీళ్లు ఇవ్వకుంటే ప్రకటన విడుదల చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే.. ఈ రోజు వరకు కూడా 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అంశాల్లో ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. 'యాసంగి 1200 కోట్ల బోనస్, వర్షాకాలం రూ. 600 కోట్ల బోనస్ నగదు ఇప్పటి వరకు ఇవ్వలేదు.. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు.. మెదక్ రైతులు అగమ్యగోచరంగా ఉన్నారు.. ఘనపురం అనకట్ట నుంచి యాసంగి పంటకు నీళ్లు ఇస్తారా లేదా క్లారిటీ లేదు.. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరిట నీళ్లు ఖాళీ చేస్తున్నారు.. గత వేసవిలో ప్రాజెక్టు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా చేయలేదు.. ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.. సింగూరు ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి జీవనాధారం.. పదేళ్ల ఃఖా పాలనలో బోరు బండ్లు లేవు.. ఇప్పుడు మళ్ళీ బోరు బండ్లు వచ్చాయి..' అని వ్యాఖ్యానించారు.

## 22ఎ భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత

**కావాలనే కొందరు భూవివాదాలు సృష్టించే యత్నం**
**విశాఖ, అనకాపల్లి తదితర జిల్లాల్లో భూ కబ్జాలపై చర్యలు**
**భూ వ్యవహారాల్లో రాజకీయ నేతల జోక్యం సహించం**
**కలెక్టర్ల సదస్సుల్లో సిఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు**

22ఎ భూముల వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల భేటీలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపై తొలి ఎజెండాగా చేపడతామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే భూవివాదాలు సృష్టించే యత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరించండని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు నేరుగా ఓనర్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూ వివాదాలు, 22ఎ భూములపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు తెలిపారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలని సీఎం తెలిపారు. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు నియంత్రించండని, భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిందితుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోండని ఎస్పీలకు చంద్రబాబు ఆదేశించారు. అలానే విశాఖలో భూ వివాదాల్లో నేతల జోక్యంపై డిప్యూటీ సీఎం పవన్ ప్రస్తావించారు. భూ వివాదాల్లో కొందరు రాజకీయ నేతల జోక్యం ఉంటోందని, ఆ అంశంలో తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి పవన్ కల్యాణ్ తెచ్చారు. డిప్యూటీ సీఎం తెలిపిన అంశంపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. భూ వివాదాల్లో రాజకీయ నేతల జోక్యాన్ని సహించొద్దని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## శాంతిభద్రతల విషయంలో రాజీలేదు పోలీసింగ్ అంటే భయం ఉండాల్సిందే

రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉండాల్సిందేనని అన్నారు. పోలీసింగ్ అంటే భయం ఉండాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ల సదస్సులో రెండోరోజు శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం

ఏమిటో విశ్లేషించాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని.. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు అధికమయ్యాయో విశ్లేషించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని వెల్లడించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అలాగే మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని.. మిగతా జిల్లాల్లో వేర్వేరు కారణాల వల్ల క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని వివరించారు.అన్నమయ్య లాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని ఆయన సోదాహరణగా వివరించారు. కిడ్నాపింగ్ లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. 56 శాతం మేర డిటెక్షన్ రేట్, 55 శాతం మేర రికవరీ రేటు ఉందన్నారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని చెప్పారు. డీహెచ్‌ఎంఎస్.. ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్‌ను నమోదు చేస్తున్నామన్న ఈ సమావేశంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు వివరించారు. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామన్నారు.

# నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి

నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. కోర్టులో బాంబు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ రోజు ఉదయం 11.30 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్‌ను పంపారు. నేడు రెండు గంటల సమయంలో కోర్టును పేల్చివేస్తామంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు.

దాంతో కోర్టులో ఉన్న వారిని పోలీసులు బయటకు పంపిస్తున్నారు. కోర్టు హాల్స్ మొత్తం కాళీ చేపిస్తున్నారు. బాంబు బెదిరింపుతో ఒక్కసారిగా అలర్ట్ అయిన పోలీసులు. వెంటనే బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీం రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. కోర్టు ఆవరణలో అణువణువూ గాలిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించినట్లు అధికారిక సమాచారం లేదు. కాగా నేడు జరగాల్సిన అన్ని కోర్టు కార్యకలాపాలను ప్రస్తుతానికి పోలీసులు నిలిపివేసినట్లు సమాచారం.

## పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి

మొదటిపేజీ తరువాయి

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. ÷ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్

రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమితి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

## చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. 'చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ, సంస్కరణాత్మక పాలనకు సీఎం స్ఫూర్తిగా నిలుస్తున్నదని లోకేశ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీ ఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబును వరించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల మంత్రులు, అధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ అవార్డు తనకు లభించడంపట్ల సహచర మంత్రులు, అధికారులు, కలెక్టర్ల సమష్టి కృషి అని సీఎం చంద్రబాబు అన్నారు.

## సంఖ్యాబలం ఉండడంతోనే అవిశ్వాసం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రూప్‌కుమార్‌కు ఎమ్మెల్యే కోటంరెడ్డి, కార్పొరేటర్లు, నేతలు అభినందనలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవిశ్వాసం పెట్టిన తర్వాత స్రవంతి రాజీనామా చేశారని.. రాజీనామాను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. కౌన్సిల్ మీటింగ్‌లో కూడా సభ్యులు ఆమె రాజీనామాను ఆమోదించారన్నారు.

కొత్త మేయర్ వచ్చే వరకు ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్ కుమార్ ఉంటారని... ఆయన కార్పొరేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలిచేలా పనిచేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.అవిశ్వాసంతో తమకు సంబంధం లేదని వైసీపీ జిల్లా నేతలు చెబితే... ఓ కమెడియన్ వచ్చి హంగామా చేశారని ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ అన్నారు. తోలుబొమ్మలాటలో కేటుగాళ్లులాగా వచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు. కిక్ ఉండాలంటూ కొందరిని లాక్కునే ప్రయత్నం చేసి, నవ్వుల పాలయ్యారన్నారు. చట్టం గురించి అవగాహన లేని కొంత మంది అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త మేయర్ ఎన్నిక చట్ట ప్రకారం జరుగుతుందని తెలిపారు. కొత్త మేయర్ వచ్చే వరకు తాత్కాలిక మేయర్ ఉంటారని ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు: సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో మరో సిట్

మొదటిపేజీ తరువాయి

ఓసిట్‌లో రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, సిద్దిపేట కమిషనర్ ఎస్.ఎం.విజయ్ కుమార్, మాదాపూర్ డీసీపీ రితురాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ్‌రెడ్డి, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ రవీందర్‌రెడ్డి, రాజేంద్రనగర్ అదనపు డీసీపీ కేఎస్ రావు, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, టీజీ న్యాబ్ డీఎస్పీ శ్రీధర్, హైదరాబాద్ మెట్రోలో పనిచేస్తున్న నాగేందర్ సభ్యులుగా ఉన్నారు.

## నాగులపేటలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**గాజెంగి మహేశ్వర్,కరపత్రం ప్రతినిధి**



నాగులపేటలో ఘనంగా అయ్యప్ప పడిపూజ జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో గురువారం రోజున అయ్యప్ప పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభినవ శబరిమల, గూడెం గుట్ట పూజ్యా శ్రీ శ్రీ చక్రవర్తుల పురుషోత్తమా చారి గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నిర్వాహకులు, నాగులమ్మ దేవాలయం పూజారులు, కోరుట్ల అయ్యప్ప దేవాలయం శాశ్వత అధ్యక్షులు, అధ్యక్షులు, పలువురు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో ఉచిత కంటి శిబిరం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**

మెట్ పల్లిలో ఉచిత కంటి శిబిరం జగిత్యాల జిల్లా మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి పడమర గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో 250 మందికి ఉచిత కంటి పరీక్షలు చేయగా, 47 మందిని కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. వీరిని ఆసుపత్రికి తరలించారు. పేద ప్రజలకు ఇలాంటి సేవలు అందిస్తున్నామని, గతంలో క్యాన్సర్, గుండె చికిత్స శిబిరాలు కూడా నిర్వహించామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు తెలిపారు.

## స్కూల్ బస్సును ఢీకొట్టిన డీసీఎం.. తప్పిన ప్రమాదం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

స్కూల్ బస్సును ఢీకొట్టిన డీసీఎం.. తప్పిన ప్రమాదం అతివేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ ఓ స్కూల్ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటన రాచకొండ కమిషనరేట్ పోచారం ఐటీ కారిడార్ పీఎస్ పరిధిలో జరిగింది. గురువారం ఉదయం విద్యార్థులను తీసుకొని నారపల్లి వైపు యూటర్న్ తీసుకుంటున్న ప్రైవేట్ స్కూల్ బస్సును ఘట్కేసర్ వైపు వస్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మొండికేసిన మిషన్ భగీరథ

» పూడూరులో ఆరు రోజులుగా నీటి సరఫరా బంద్
» గ్రామస్తుల ఆందోళన




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

పూడూరులో ఆరు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తుల ఆందోళన మేడ్చల్ జిల్లా కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామంలో గత ఆరు రోజులుగా మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దీనితో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న వాల్ పనిచేయకపోవడమే ఈ సమస్యకు కారణమని మున్సిపల్ సిబ్బంది తెలిపారు. గత రెండు రోజులుగా మరమ్మత్తులు జరుగుతున్నాయని, వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సభలో విపక్షం తీరు దారుణం

:కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం.

## రేపు జాగ్రత్తగా ఉండండి

» ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్



**పతి, కరపత్రం, భూపాలపల్లి ప్రతినిధి**

తెలంగాణలో చలి, పొగమంచు ప్రభావం రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం వేళల్లో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే రానున్న రెండు మూడు రోజుల్లో రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని HYD వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సాధారణం కంటే 3-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని పేర్కొంది. ఈ మేరకు ఆసిఫాబాద్, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, కామారెడ్డి, వరంగల్, వికారాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## అమెరిక మారథాన్ పోటీలో పథకం సాధించిన బుర్ర లాస్య గౌడ్

**పతి, కరపత్రం, భూపాలపల్లి ప్రతినిధి**




అమెరికాలోని అలాభామా స్టేట్స్ హన్స్ విల్ సిటీలో జరిగిన రాకెట్ సిటీ మారథాన్ 21 కిలోమీటర్ల విభాగంలో తెలంగాణకు చెందిన లాస్య గౌడ్ మెడల్ సాధించి, అమెరికాలో పాల్గొన్న ఏకైక తెలంగాణ అమ్మాయిగా నిలిచింది. గతంలో లాస్య గౌడ్ క్రికెట్ పోటీల్లో అమెరికాలోని మీనాసోటా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు. మారథాన్ పోటీలో ఆమె పాల్గొన్న విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆమెను ఫోన్ ద్వారా అభినందించారు

## ఇలాంటి కుక్కల వల్ల మనుషులకు ప్రమాదమా



**పతి, కరపత్రం, భూపాలపల్లి ప్రతినిధి**

చాలా ప్రాంతాల్లో చర్మ సంబంధ వ్యాధులతో కుక్కలు విలవిల్లాడుతున్నా యి. శరీరమంతా మచ్చలతో, దురదతో కూడిన బాధను అనుభవిస్తూ, విలవిల్లాడుతున్నాయి. ఒక ఒకదాని నుంచి మరొక దానికి ఈ చర్మ వ్యాధి వ్యాపిస్తుండడంతో వాటి మనుగడకే ప్రమాదకరంగా మారుతోంది. వ్యాధి సోకిన కుక్కలు బహిరంగంగా తిరుగుతుండడంతో ఆ వ్యాధి మనుషులకు సోకే ప్రమాదం లేకపోలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మాంసం దుకాణాల వద్ద కోడి వ్యర్థాల ను ఇవి తినడం వల్లే చర్మ వ్యాధికి కారణమని కొవ్వలి పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.హరికృష్ణ తెలిపారు. కోళ్ల పెరుగుదలకు రైతులు యాంటీబయాటిక్స్, ఇతర మందు లను అధికంగా వినియోగిస్తున్నారు. వాటికి సంబంధిం చిన అవశేషాలు కోళ్ల పేగుల్లో ఎక్కువ శాతం నిల్వ ఉంది. కుక్కలు ఆ పేగులు, ఇతర వ్యర్థాలను తినడం కారణంగా చర్మవ్యాధి (అలెర్జిక్) బారిన పడుతున్నాయి. గాలి ద్వారా మనుషులకు సోకే ప్రమాదం కూడా లేకపోలేదు. జాగ్రత్తగా ఉండడం తప్ప మరో మార్గం లేదు.ముఖ్యంగా చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి ముఖ్యంగా ఈ చలి కాలం లో మనుషులపై ఈ కుక్కల తో ప్రమాదం ఎక్కువగా ఉంటుంది

## తిరుమలగిరి లో జంట హత్యకేసులో

» నిందితుడికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా

**పతి, కరపత్రం భూపాలపల్లి ప్రతినిధి**



నిందితుడు భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచరకుంట్ల రాజు ఏ రాజిరెడ్డి (45) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అందుకు తన తల్లి కంచరకుంట్ల హైమా మరియు భార్య సరిత మంత్రాలు చేయించారనే అనుమానంతో 04-01-2024 అర్ధరాత్రి ఇంటివద్ద గొడవకు దిగాడు.ఈ క్రమంలో రోకలి బండతో తలపై దాడి చేయడంతో తల్లి హైమా అక్కడికక్కడే మృతి చెందింది. కేకలు విని బయటకు వచ్చిన పక్కింటి నివాసి అయినా ఉకంటి లలిత ఆపే ప్రయత్నం చేయగా ఆమే పై కూడా దాడి చేయగా, ఆమె తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ జంటహత్య కేసును పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి పక్కా ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎ. శ్రీనివాస్ సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో గౌరవనీయులైన సిహెచ్ రమేష్ బాబు ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం భూపాలపల్లి గారు నిందితుడిని దోషిగా నిర్ధారించి అతనికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000/- జరిమానా విధించింది.శిక్ష ఖరారైంది.

ఈ కేసు దర్యాప్తులో డీఎస్పీ శ్రీ ఎ. సంపత్ రావు గారి పర్యవేక్షనలో సీఐలు డి. వేణుచందర్, డి. మల్లేశ్ CH. కరుణాకర్ రావు ఎస్ఐలు ఎన్. శ్రీకాంత్, కే. రాజేష్, CDO జ్యోతి (WPC) లు కీలకంగా పనిచేసినందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు వారిని అభినందించారు.

ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు.

## ఎల్లమ్మబండ దీనబంధు కాలనీలలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్‌పల్లి ఎల్లమ్మ బండ దీనబంధు కాలనీలో శ్రీనివాస్ గురుస్వామి, స్వామి వినోద్ గురుస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వామి దివ్య దర్శనం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వాముల ఆశీస్సులు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ

ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి ఐక్యతను పెంపొందిస్తాయని అయ్యప్ప స్వామి కృపతో ప్రతి భక్తుని జీవితంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ప్రమాదవశాత్తు కాలు జారిపడి మేస్త్రి మృతి

**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 18**





భవన నిర్మాణంలో పనిచేస్తున్న ఓ మేస్త్రి ప్రమాదవశాత్తు కాలు జారీ కిందపడి మృతి చెందిన సంఘటన గురువారం శంకర్ పల్లి పట్టణంలో చోటుచేసుకుంది. శంకర్పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అనరులోహక్ (31) ఏడు నెలల క్రితం బతుకుదెరువు నిమిత్తం తన అన్న తో కలిసి శంకర్ పల్లి కి వచ్చాడు. అప్పటినుంచి మేస్త్రి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం పట్టణంలోని శాంటమ్ హోమ్స్ ( sanctum homes ) లో సీలింగ్ పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. చికిత్స కోసం మొదట శంకర్పల్లిలోని లలిత హాస్పిటల్ కి తర్వాత మెరుగైన వైద్యం కోసం పటాన్చెరు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భవన నిర్మాణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా తన సోదరుడి మృతి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మృతుడి అన్న ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయం...

- టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**



ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. భరత్ నగర్ కాలనీలోని యువసేన గ్రౌండ్ లో యునైటెడ్ క్రిస్టియన్ వెలేూర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బండిరమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ఏసు క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. నిర్వాహకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్రేగా క్రిస్టియన్ సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దీపక్ జాన్, తూము వేణు, నయీమ్, మోసిన్, జగదీష్ ,వెంకటేష్, జాస్పర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## డి.సి.సి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా కార్యక్రమము...

– నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్ లను వేధిస్తున్నందుకు నిరసన...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**

సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ కేసులను కోర్టు తప్పు పట్టినందుకు గాను గురువారం గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోతే రోహిత్ లతో కలిసి ధర్నా కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్.ఎస్.యు. ఐ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విజయ డంకా మోగించిన అశోక్

**- కాంగ్రెస్ను ఖతం చేయడంలో ఫలించిన వ్యూహం**
**- అశోక్ అన్న గెలుపులో కీలక పాత్ర పోషించిన అరెల్లి రమేష్( బిఆర్ఎస్ యంగ్ లీడర్)**



**కరపత్రం ప్రతినిధి ఇల్లంతకుంట ప్రతినిధి, డిసెంబర్ 18, 2025.**
రాచపల్లి పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యర్థులను దుమ్ము దులిపిన బిఆర్ఎస్. ప్రత్యర్థి పార్టీలకు ఊహ కందని మెజార్టీ ఇచ్చే కీలక పాత్ర పోషించిన రమేష్ మరియు అతని మిత్ర బృందం. ఇద్దరి ప్రత్యర్థుల డిపాజిట్ గల్లంతులో ముఖ్య భూమిక. కాంగ్రెస్ను ఖతం చేయడంలో కీలక పాత్ర. బిజెపిని కోలుకోలేని దెబ్బ కొట్టిన రమేష్ అనుచర బృందం. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అశోక్ అన్నను గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపిన రమేష్ అన్న అతని అనుచర,మిత్ర బృందం.

## బాల్య వివాహాల నిర్మూలనకు 1098 కి ఫోన్ చేయండి





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 18.**
తేది :18.16.2025 గురువారం రోజు మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విభాగం వారు బాల్ వివాహ ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమం చొప్పదండి మండలం రాగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినెటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని బాల్య వివాహల పైన పిల్లలకు అవగాహన కలిపించారు, బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే 1098 ఉచిత నెంబర్ కు కానీ 9490881098 కు కానీ సమాచారం ఇవ్వాలని అన్నారు, 18 నిండని అమ్మాయి కి 21 సంవత్సరాలు నిండని అబ్బాయి కి పెళ్లి చేసినట్లు అయితే అది చట్ట రీత్యా నేరం అని అన్నారు, కరీంనగర్ జిల్లా ను బాల్య వివాహ ముక్త్ జిల్లా గా బాలల స్నేహ పూర్వక జిల్లా గా మార్చడానికి అందరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ మహేష్, ప్రధానోపాధ్యాయులు దీనక్, టీచర్స్ వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది చివరికి శాటిలైట్ టోల్ వసూళ్లు

**కరపత్రం ప్రతినిధి ఢిల్లీ ప్రతినిధి, డిసెంబరు 18, 2025.**



వచ్చే ఏడాది చివరి నాటికి దేశవ్యాప్తంగా శాటిలైట్ ప్రాతిపదిక టోల్ టాక్స్ వసూళ్ల విధానం అమలులోకి వస్తుంది. ఈ విషయాన్ని రాజ్యసభలో బుదవారం కేంద్ర జాతీయ రహదారులు, రవాణా , పోర్టుల మంత్రి నితిన్ గడ్కరి తెలిపారు. శాటిలైట్ ద్వారా వినూత్న అధునాతన సాంకేతికత వినియోగం వల్ల టోల్‌ప్లాజాల వద్ద పన్నుల వసూళ్ల జాప్యం తగ్గుతుంది. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని ఆయన వివరించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు తుదిరూపంలో ఉంది. శాటిలైట్ల ద్వారా పనిచేసే ఈ విధానంలో ఎఐ వాడకం కూడా ఉంటుంది. దీని వల్ల టోల్ టాక్స్‌ల వసూళ్లు వేగవంతం అవుతాయని వివరించారు. ఇంధనం వనరులు రూ 6000 కోట్ల మేర ఆదా అవుతుంది. ప్రభుత్వ రాబటి పెరుగుతుంది. పైగా టోల్ ప్లాజా వద్ద క్షణకాలంలో వసూళ్లు జరిగిపోతాయని వివరించారు. 2026 చివరి నాటికి ఈ విధానం అమలులోకి వస్తుందని చెప్పారు.

## బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

### కలెక్టర్ కార్యాలయ ఏవో రాజేశ్వర్ కు వినతి

**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 18 కరపత్రం ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ఏవో రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలిపారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యక్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. బీసీల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్లాగ్ పోస్టులు బీసీ వర్గాలకు వర్తింపచేయాలని, అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపచేయాలని, జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, కాంట్రాక్టు పారిశ్రామిక రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బిపి మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖ పూరి భీమ్సేన్, వేముల అశోక్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో క్రమశిక్షణ దిశగా 'ఫేషియల్ రికగ్నిషన్ హాజరు' సంస్కరణ

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18,2025.**
పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు అన్ని విద్యాలయాల్లో 'ఫేషియల్ రికగ్నిషన్ హాజరు' వైపు మార్పును అమలు చేయాలన్న దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఆదేశాలు జారీ చేయడం ద్వారా ఒక కీలకమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేసి అమలు చేస్తున్న ఈ సంస్కరణ భారతీయ విద్యా రంగంలో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలుస్తుంది. ఇది కేవలం ఒక సాంకేతిక మార్పు మాత్రమే కాక, విద్యా వ్యవస్థలో క్రమశిక్షణ, పారదర్శకత, నాణ్యతలకు కొత్త ప్రమాణాలను స్థాపించే విప్లవాత్మక సంస్కరణగా భావించాలి. ఈ విధానం సమర్థవంతంగా అమలైతే, విద్యా రంగంలో చోటుచేసుకునే మార్పులు, వాటి ఫలితాలు ఇప్పుడే పూర్తిగా అంచనా వేయలేనంత విస్తృతంగా ఉండి, దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపనున్నాయి.

విద్యా వ్యవస్థలో "హాజరు" అనేది ఒక సాధారణ గుర్తింపుకాదు. అది విద్యార్థి విద్యాభ్యాసానికి, వ్యక్తిత్వ నిర్మాణానికి, బాధ్యతాయుత జీవనశైలికి ప్రతిబింబం. హాజరు అనేది క్రమశిక్షణకు అద్దం పట్టే ప్రమాణం మాత్రమే కాక, ప్రతి విద్యాసంస్థలో నాణ్యత, నిర్వహణ, శిక్షణా ప్రక్రియల దృఢత్వాన్ని కొలిచే కీలక సూచిక. చిన్న పదంలా కనిపించిన ఈ "హాజరు" వెనుక సమయపాలన, బాధ్యత, ఆత్మ నియంత్రణ, నైతిక విలువలు, పట్టుదల, మరియు జీవన శైలిని రూపుదిద్దే శిక్షణ వంటి అనేక మౌలిక అంశాలు దాగి ఉన్నాయి.విద్యార్థిని పాఠశాలకు తీసుకువచ్చేది శారీరక హాజరే కాక, నేర్చుకోవాలనే తపన, లక్ష్యబద్ధత కూడా అదే సమయంలో రూపుదిద్దుకుంటాయి. అందువల్ల హాజరు పరిపాలనా అంశం మాత్రమే కాక, విద్యార్థి భవిష్యత్తు దిశను నిర్ణయించే విలువాధారిత సంస్కృతిగా మారింది.

**హాజరు విధానంలో మార్పు చారిత్రాత్మకం**

హాజరు విధానం 'హాజరు పట్టిక'ల నుంచి 'వేలిముద్ర' దశను దాటి, ఇప్పుడు 'ముఖ గుర్తింపు ఆధారిత హాజరు' అనే ఆధునిక సంస్కరణకు చేరుకుంది. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు ఈ విధానాన్ని అమలు చేయాలన్న దిశగా తెలంగాణ ప్రభుత్వం అధికారిక ఆదేశాలు జారీ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. ప్రస్తుతం ఇంటర్మీడియట్ స్థాయిలో అమలులో ఉన్న ఈ సంస్కరణ, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలవగలదు. ఇది సాంకేతిక మార్పు మాత్రమే కాక, విద్యా వ్యవస్థలో క్రమశిక్షణ, పారదర్శకత, నాణ్యతలకు కొత్త ప్రమాణాలను స్థాపించే విప్లవాత్మక సంస్కరణగా భావించాలి. ఈ విధానం సమర్థవంతంగా అమలైతే, విద్యా రంగంలో చోటుచేసుకునే మార్పులు, వాటి ఫలితాలు ఇప్పుడే పూర్తిగా అంచనా వేయలేనంత విస్తృతంగా ఉండి, దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపనున్నాయి.

**మార్పు దిశకై ..**

పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యా వ్యవస్థ బలంగా ఉండాలంటే విద్యాసంస్థలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం ఈ నాలుగు స్థంభాలు క్రమశిక్షణతో ఒకే దిశలో సాగాలి. ఈ సమన్వయానికి కేంద్రబిందువే హాజరు. కాలక్రమంలో గురుకులాల కఠిన శిష్టాచారం నుంచి నేటి సడలింపు సంస్కృతివరకు విద్యా వ్యవస్థ మార్పులు చెందింది. ఒకప్పుడు గురువు కఠినంగా శిక్షిస్తే విద్యార్థి మారేవాడు. నేడు ఉపాధ్యాయుల మాటకే తల్లిదండ్రులు సవాలు చేసే పరిస్థితి ఏర్పడింది. శిక్ష తగ్గడంతో క్రమశిక్షణ క్షీణించి, హాజరు విలువ తగ్గింది. ఫలితంగా విద్యార్థుల ప్రమాణాలు పడిపోవడంతో పాటు హాజరు విధానాల్లో అవకతవకలు పెరిగాయి.ఈ నేపథ్యంలో విద్యలో క్రమశిక్షణను పునరుద్ధరించడం అత్యవసరం. హాజరు వ్యవస్థల్లోని మానవ తప్పిదాలు, పారదర్శకత లోపాలు, నిర్వహణ సమస్యలను తొలగించాల్సిన అవసరం ఉంది.

**సాంకేతిక వినియోగం.. విధానపరమైన సవాళ్లు**

డిజిటల్ యుగంలో ప్రతి రంగంలో సాంకేతికత వేగంగా విస్తరిస్తోంది. విద్యా సంస్థల హాజరు వ్యవస్థలో పారదర్శకత, ఖచ్చితత్వం, వేగం అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ మెషిన్ సమర్థవంతమైన ఆధునిక పరిష్కారంగా నిలుస్తోంది. ఈ పరికరం హాజరును నమోదు చేయడంతో పాటు నిర్వహణ సౌలభ్యాన్ని అందించి, మానవ తప్పిదాలను తగ్గిస్తుంది. ఈ మెషిన్ పూర్తిగా శాస్త్రీయ సాంకేతికతపై ఆధారపడి నాలుగు దశల్లో పనిచేస్తుంది.కెమెరా ముఖాన్ని స్కాన్ చేయడం, కీలక పాయింట్లను అల్గారిథమ్‌లు విశ్లేషించి కోడ్‌లుగా మార్చడం, వాటిని డేటాబేస్‌తో సరిపోల్చడం, సరిపోలిక విజయవంతమైతే వెంటనే హాజరు నమోదు చేసి సర్వర్‌కు పంపడం. మొత్తం ప్రక్రియ కొన్ని సెకన్లలోనే పూర్తవుతుంది. మానవ జోక్యం లేకుండా జరిగే ఈ విధానం నిష్పాక్షికత, పారదర్శకతను పెంచుతుంది.అయితే అమలుకు ఆర్థిక వనరులు, పరికరాల సాంకేతికత, శక్తివంతమైన నెట్‌వర్క్ కనెక్టివిటీ అవసరమైనవి.ముఖ్యంగా గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల్లో నెట్‌వర్క్ కనెక్టివిటీ, విద్యుత్ సరఫరా సమస్యలు వ్యవస్థ సజావు అమలుకు ఆటంకంగా మారవచ్చు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకేసారి హాజరు నమోదు చేసినప్పుడు క్యూలైన్లు, ఆలస్యాలు సంభవించవచ్చు. అదనంగా, ముఖ డేటా భద్రత, ప్రైవసీ అంశాలు కూడా కీలకంగా పరిగణించాల్సినవి.

**సిబ్బంది నియామకాలు తప్పవు..**

ఈ విధానం అమల్లోకి రావడం ద్వారా, పాఠశాలల నుండి ఉన్నత విద్య సంస్థల వరకు సిబ్బంది హాజరు, సమయపాలన, పనితీరుపై పూర్తి స్థాయి పారదర్శకత నెలకొంటుంది. ఫలితంగా, నిబంధనల్లో పేర్కొన్న విధంగా ప్రతి విద్యాసంస్థలో విద్యార్థుల నిష్పత్తికి తగినంత బోధన, బోధనేతర సిబ్బందిని నియమించడం తప్పనిసరి అవుతుంది. ఇప్పటివరకు పేపర్‌పై చూపించే హాజరు, పేరుకే ఉన్న పోస్టులు, తాత్కాలిక సవరణలు వంటి వ్యవహారాలకు ముగింపు పలుకుతూ, విద్యా వ్యవస్థలో సమగ్రమైన మానవ వనరుల బలోపేతానికి ఇది దారితీస్తుంది. నిజంగా అవసరమైన చోట ఉపాధ్యాయులూ, సిబ్బందీ నియమించబడితేనే ఈ ప్రక్రియ అసలు లక్ష్యమైన విద్యా నాణ్యత, క్రమశిక్షణ, బాధ్యతా నిర్వహణను సాధించగలదు.

## నవరిలో మునిసిపల్ ఎన్నికలు?!

**కరపత్రం ప్రతినిధి హైదరాబాదు డిసెంబర్ 18, 2025.**
**- 'పంచాయతీ' జోష్‌లో కాంగ్రెస్**
**- పట్టణాల్లోనూ పట్టు చాటుకునే యోచన**
**- క్యాబినెట్ భేటీలో బీసీ రిజర్వేషన్లపై చర్చ**
**- పార్టీ పరంగా 42% సీట్లపై తుది నిర్ణయం**
**-- మునిసిపోల్స్ తర్వాత పరిషత్ ఎన్నికలు**

పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు దక్కించుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ.. ఇదే వేడిలో మునిసిపల్ ఎన్నికలనూ నిర్వహించాలని యోచిస్తోంది. గ్రామీణ ప్రాంతాలే కాదు.. పట్టణ ప్రాంతాల్లోనూ పార్టీకి, ప్రభుత్వానికి పట్టు ఉందని చాటేందుకు ఇదే మంచి అవకాశమని భావిస్తోంది. అన్నీ కుదిరితే.. జనవరిలోనే మునిసిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ పరంగా జరిగే మునిసిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై కసరత్తు చేస్తోంది. వాస్తవనికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించింది. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదని, పాత రిజర్వేషన్ ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసిన కోర్టులు.. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన రూ.3వేల కోట్లు ఆగిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఆ నిధులు రాబట్టుకోవాలని నిర్ణయించిన ప్రభుత్వం.. పాత రిజర్వేషన్ ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా మరో జీవో విడుదల చేసింది. మునిసిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని కోర్టులు ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చే ఆస్కారం ఉన్నట్లు తెలిసింది. ముందుగా మునిసిపల్ ఎన్నికలు, ఆ తర్వాత పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 18 (కరపత్రం ప్రతినిధి):**
2027లో గోదావరి, 2028లో క ృషా? పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కానారేన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కానారేన్స్ లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు%--%2027, క ృషా? పుష్కరాలు%--%2028 లను సురక్షితంగా, సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్‌గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివ ృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివ ృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివ ృద్ధి, రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజు

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక ృష?**



**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 18 (కరపత్రం ప్రతినిధి):**
పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజుగా భావిస్తున్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక ృష? తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీక ృష? మాట్లాడుతూ, పార్లమెంట్‌లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గాంధీని చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 1948లో గాడ్సే మహాత్మా గాంధీని శారీరకంగా హత్య చేశాడని, అయితే ఈ రోజు మోడీ ప్రభుత్వం ఆయన ఆలోచనలతో పాటు ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. కోట్లాది పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ఎంత మాత్రం సరికాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేయడం లేదని, మోడీ సర్కార్ కేవలం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను దేశంపై బలవంతంగా అమలు చేస్తున్నారని, 2047లో వికసిత్ భారత్ లక్ష్యంగా కాకుండా, గాంధీ ముక్త భారత్ 2047 చేయాలనే ఉద్దేశంతోనే మోడీ ప్రభుత్వం ముందుకెళ్తోందని అన్నారు. గాంధీ ఆలోచనలు, విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదులని, వాటిని ఎవరూ చెరిపివేయలేరని ఆయన స్పష్టం చేశారు.